

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు 8


# ఆసరా కోసం ఎదురు చూపులు

**పెండింగ్‌లో వందలాది దరఖాస్తులు**
**నాలుగేళ్లుగా మంజూరు చేయని ప్రభుత్వాలు**
**కార్యాలయాల్లో పేరుకు పోతున్న దరఖాస్తులు**





**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:** కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఆసరా పెన్షన్ల లబ్ధిదారులకు ఇస్తున్న పెన్షన్లు పెంచడంతోపాటు అర్హులందరికీ కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. 2023 డిసెంబర్ 9న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు పెన్షన్ల మొత్తాలను పెంచే విషయంలో కానీ, కొత్త పెన్షన్లు మంజూరు విషయంలో ఎలాంటి ప్రకటన చేయడం లేదు. దీంతో నిత్యం అనేకమంది పెన్షన్ల కోసం కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు చేసుకుంటున్నారు. నల్గొండ జిల్లాలో అర్హులైన వారు కొత్త పెన్షన్ ల కోసం వేల మంది ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం 76 వేల 15 మందికి వృద్ధాప్య పెన్షన్, 31 వేల 679 మంది వికలాంగులకు, 81, 9508 వీడియో పెన్షన్, 7743 మంది ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులతో పాటు సుమారు రెండు లక్షలకు పైబడి జిల్లాలో పెన్షన్లు పొందుతున్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా పెన్షన్లు మంజూరు చేస్తామని ఘోరంగా విఫలమైందని పలువురు విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న కొత్త పెన్షన్ల ఊసే ఎత్తడం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా వేలాదిమంది పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా పెండింగ్ లో ఉన్నాయి. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభాగ్యులను చిన్న చూపు చూస్తుందని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్లు మంజూరు చేసి ఆసరా పింఛన్లు నిలిపివేయడంతో అర్హులైన దరఖాస్తుదారులు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ఆన్లైన్ లో, ఆఫ్లైన్ లొ దరఖాస్తులు స్వీకరించి పెండింగ్ లొ పెట్టింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రజా పాలన ద్వారా వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించింది. రెండేళ్లుగడుస్తున్న పెన్షన్లు మాత్రం అందజేయడంలో విఫలమైందని (మిగతా వార్త 2వ పేజీలో)

## ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే
# కఠిన చర్యలు



**సూర్యాపేట అర్బన్, మేజర్ న్యూస్:** స్థిరాస్తి భూములకు లాటరీలు నిర్వహిస్తూ ఆర్థికపరమైన మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం ఒక ప్రకటన లో హెచ్చరించారు. జిల్లాలో అక్కడక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొంతమంది వ్యవస్థీకృతంగా ఏర్పడి “1000 కట్టు, ఫ్లాటు పట్టు” అంటూ లాటరీ నిర్వహిస్తున్నారని ఇది చట్టపరంగా నేరమని ఎస్పీ తెలిపారు. ఇది వ్యవస్థీకృతమైన ఆర్థిక మోసం అని అన్నారు. ఇలాంటివి పోలీసు దృష్టికి రావడంతో కొంతమందిని ఇలాంటివి మోసపూరితమైన ఆర్థిక నేరమని హెచ్చరించామని మళ్లీ ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి లాటరీలకు ప్రజలు డబ్బు కట్టి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

# లక్ష్మీనరసింహుని దర్శనానికి పోటెత్తిన భక్తులు

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** కార్తీక మాసం చివరి ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్ సహా రాష్ట్రంలోనిఅన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. శివాలయం, కార్తీక దీపారాధన, వ్రత మండ పాలతో పాటు కొండపై ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కల్యాణకట్ట, పార్కింగ్ ఏరియా, బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు రద్దీగా మారాయి. దీంతో స్వామివారి దర్శనానికి 3గం టలు. స్పెషల్ దర్శనానికి రెండు గంటలకుపైగా సమయం. యాదగిరిగుట్ట కార్తీ కశోభ సంత రించుకుంది. భక్తులు కార్తీక దీపాలు వెలిగించ ుకోవడానికి కొండపైన ప్రధానాలయ ప్రాంగణం, శివాలయం, విష్ణుపుష్కరిణి, కొండ కింద వ్రత మండపం. లక్ష్మీపుష్కరిణి వద్ద దీపా రాధన స్టాళ్లు ఏర్పాటు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకు న్నారు.



# క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న స్టేడియం అభివృద్ధి పనులు

**నూతనకల్,మేజర్ న్యూస్:** క్రీడలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మర్రి సత్యనారాయణ రెడ్డి మినీ స్టేడియం అభివృద్ధి పనులకుగాను స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు కోట్ల రూపాయల వ్యయంతో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. మండలంలోని విద్యార్థులు,యువతకు అందుబాటులో ఉండే విధంగా వారి జీవితంలో క్రీడల ప్రాముఖ్యత ఉపయోగకరంగా ఉండేలా స్టేడియం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థల దాత మర్రి సత్యనారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సమిష్టి కృషితో విజయాన్ని సాధించడం జరిగిందని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టి కృషితో పూర్తిస్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థలదాత మర్రి సత్యనారాయణరెడ్డి, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు (మిగతా వార్త 5వ పేజీలో)

# ఘనంగా ముగిసిన రుద్ర శివలింగాలు, శ్రీచక్రాల మహా ప్రతిష్ఠ



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కార్తీకమాస పవిత్రత మధ్య, నవంబరు 5 నుండి 16 వరకు రమణేశ్వరంలో జరిగిన పన్నెండు రోజుల మహా ప్రతిష్ఠ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. సిద్ధగురు దివ్య సన్నిధిలో, విశేష శ్రద్ధతో ప్రతీ ఆచారాన్ని నిర్వహించిన ఈ వేడుక ప్రాంగణం భక్తి భావంతో, మంత్రనాదాలతో, వైదిక సంప్రదాయ వైభవంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది 210 రుద్ర శివలింగాలు మరియు శ్రీచక్రాల ప్రతిష్ఠ. రుద్ర శివలింగాల ప్రత్యేకత ఏమిటంటే ప్రతి లింగంలో రుద్రుడి ముకం శిల్పంగా చెక్కబడిన రుద్ర రూపం అందంగా ప్రతిఫలించింది. ఐదు ముఖాలు, నాలుగు, మూడు, రెండు, ఒక ముఖంతో రూపొందించిన లింగాలు తమ తమ తాత్త్విక అర్థాలతో, శైవ తత్త్వసారం చెబుతున్నాయి. మొదటి రోజున గణపతి పూజ, మండపారాధన, అధివాసాలతో ప్రారంభం అయింది. అనంతరం శ్రీచక్రాల ప్రతిష్ఠ, రుద్ర శివలింగాలకు సిద్ధాంతోపేత కర్మలు, భక్తుల చేతుల మీదుగా సిద్ధగురు స్వయంగా ప్రతిష్ఠ నిర్వహించడం వేడుకకు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చింది. ప్రత్యేకతగా, నమక మంత్రంలోని ప్రతి నామానికి ఒక్కో రుద్రలింగం ప్రతిష్ఠించడం ఈ మహోత్సవాన్ని మరింత పవిత్రంగా నిలిపింది. అలాగే, పది దిక్కులను ప్రతినిధిత్వం చేసే దశరుద్రుల విగ్రహాలు కూడా సమగ్రతతో, వేద పరిభాష్యానుసారం ప్రతిష్ఠించబడ్డాయి. వీటిలో ఐశ్వర్య రుద్రుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఆదివారం జరిగిన ప్రాణప్రతిష్ఠ, బలి ప్రదానం, కుంభాభిషేకం ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదించేలా వైభవంగా జరగగా, వేలాది మంది భక్తులు ఈ మహా ఘట్టానికి సాక్షులయ్యారు. పన్నెండు రోజుల పాటు వెలసిన ఈ అరుదైన ప్రతిష్ఠ కార్యక్రమం, రమణేశ్వరాని మరొకసారి శైవపారంపర్యానికి కేంద్రబిందువుగా నిలబెట్టింది. భక్తుల హృదయాల్లో అపార భక్తిని, శివతత్త్వంపై కొత్త వెలుగును నింపుతూ, ఈ మహోత్సవం ఆనందోత్సాహాలతో ముగిసింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేజర్ న్యూస్,త్రిపురారం:** త్రిపురారం మండలంలోని రాగడప,చెన్నైయిపాలెం గ్రామాలల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే స్థానిక రైతులతో ముచ్చటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాలిసిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదు అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు,తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని,చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణఅభివృద్ధికి మూలం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకత సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జయరాం నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,అనుముల శ్రీనివాసరెడ్డి,ధనావత్ భాస్కర్ నాయక్, బిట్టు రవి, సోమన్న,చంద్రారెడ్డి,ఆలంపల్లి జానయ్య, అనంతరెడ్డి,వెంకట్ రెడ్డి,నరేష్,వేణుప్రజా ప్రతినిధులు,వ్యవసాయ అధికారులు, ఐకెపి ప్రతినిధులు,మండల అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు ,రైతులు ,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరుపేదలకు సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తున్నదని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో అనే లబ్ధిదారు పల్చం నర్సింహా, గంగాపురం శంకర్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అన్ని రకాలుగా అభివృద్ధి చేసే ఆదర్శవంతంగా గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పని చేస్తున్నామని, ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేసే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఘనత రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీసింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య, మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భీమిడి ప్రదీప్, చేవెల్లి శివకృష్ణ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయక నిధి పేదలకు వరమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కులను పార్టీ కార్యాలయంలోలబ్ధిదారులకు అందజేశారు. గుణగంటిఎల్లయ్య-60,000, బండ పద్మ 60,000 విలువగల చెక్కులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మును గోడును ఎమ్మెల్యేరాజగోపాల్ రెడ్డి అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమా చంద్రశేఖర్, మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, పులిమామిడి నర్సిరెడ్డి, బిచ్చు నాయక్, ఏర్పుల శ్రీశైలం , గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, బడేటి వెంకటేష్, వినోద్ ,గ్యార వెంకటేష్ తదితరులున్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం

### -మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు మంజూరు

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహిస్తూ పట్టణంలోని పలువురు వార్డులను సందర్శించారు. ప్రతి వార్డులో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని అక్కడి సమస్యలు, అభివృద్ధి అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెల్లడించిన వివరాల ప్రకారం మున్సిపాలిటీకి ఇప్పటికే రూ. 15 కోట్లు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ నిధులతో పట్టణంలోని పలు కీలక పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అంబేద్కర్ నగర్ స్మశానవాటిక ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, వినాయక టెంపుల్, కోటిలింగాల కాలనీ, సుందరయ్య కాలనీలకు సీసీ రోడ్ల పనులు వేగవంతం, తిరుమలగిరి %-% మాలిపురం (5వ వార్డు) డబుల్ రోడ్ నిర్మాణానికి చర్యలు,పట్టణవ్యాప్తంగా డ్రైనేజీ కాలువల సమస్యలు,ఎమ్మెల్యే మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ పూర్తికాగానే నెలరోజుల్లోపే పనులు ప్రారంభమవుతాయి అని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తమకు అత్యంత ప్రాధాన్యమని, ప్రతి వార్డులో అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పిఎసిఎసి చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ ,మాజీ మార్కెట్ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, ఫత్తేపురం సుధాకర్,తిరుమణి యాదగిరి,మూల రవీందర్ రెడ్డి,దానయ్య, రాములు, సురేష్, వీరునాయక్, పేరాల నరేష్,మాజీ కౌన్సిలర్లు,పాల్గొన్నారు.

## ఆసరా కోసం ఎదురు చూపులు

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వారు చెప్తున్నారు. గతంలో మంజూరైన పెన్షన్లు మాత్రమే ఇస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక పెన్షన్ కొత్తది కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ సర్కార్ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని పింఛన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆర్ గ్యారంటీలో భాగంగా కొత్త పెన్షన్లను ఇస్తుందని ఆశతో వందలాదిమంది ఎంపీడీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ప్రజా పాలనలోనే దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఏ ఒక్కటి పరిష్కరించలేకపోయింది రేవంత్ సర్కార్. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్ పెంచడంతోపాటు అర్హులైన కొత్తవారికి పెన్షన్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాజీ యం.పి.పి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండల మాజీ యం.పి.పి అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి పెద్ద కుమారుడు వెంకటరమణారెడ్డి ఇటీవల మృతి చెందగా నేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి పలువురునాయకులతో కలిసి నాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి కుటుంబం ఎదుర్కొంటున్న వేదన పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ,వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులున్నారు.

సూర్య



# స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ కళాదర్శకుడు ఆనంద్ సాయి



**యాదగిరి కొండ మేజర్ న్యూస్:**ప్రముఖ సినీ కళాదర్శకుడు యాదగిరిగుట్ట పునర్నిర్మాణంలో ఆర్కిటెక్చర్ గా పనిచేసిన ఆనంద సాయి ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట పునర్నిర్మాణంలో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని డిజైన్ చేసే అద్భుత భాగ్యం తనకు లభించిందని ఆయన అన్నారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్గా తెలంగాణ నుంచి ఎన్నికయ్యామని అక్కడ స్వామివారి సేవలో నిమగ్నమై ఉన్నామని అన్నారు. అక్కడ భక్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించి వాటిని ఇక్కడ కూడా అమలు చేసేందుకు తగిన సూచనలు సలహాలు ఇచ్చేందుకు తమ సిద్ధమని అన్నారు. యాదగిరిగుట్ట పునర్నిర్మానంలో భాగమైనందుకు తన జీవితం ధన్యమైందని అన్నారు. యాదగిరిగుట్టలో భక్తులకు మరిన్ని సేవలందించేందుకు ఈ ఆలయానికి ఎప్పుడు అవసరం ఉన్న తగిన సేవలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అంతకుముందు ఆయనకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సినిమాలలో కళాదర్శకుడుగా పనిచేసినప్పటికీ అంటే ఎక్కువగా యాదగిరిగుట్ట ఆలయాన్ని డిజైన్ చేయడంలో ఆర్కిటెక్చర్ గా పని చేయడంలో ఎంతో తృప్తి కలిగిందని అన్నారు. స్వామివారి సేవ చేసుకునే భాగ్యం తనకు కలగడం తన అదృష్టంగా తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఇకముందు కూడా యాదగిరిగుట్ట ఆలయానికి ఎలాంటి సేవలు అయినా అందించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. యాదగిరిగుట్ట ప్రపంచంలోనే అతి అద్భుతమైన ఆలయమని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఈ క్షేత్రం ఉన్నంలో తన వంతుగా భాగస్వామ్య కావడం తన అదృష్టమని అన్నారు. ఈ ఆలయం దినదిన ప్రవర్తమానం అవుతూ భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ప్రపంచ ప్రఖ్యాతిగా వస్తుందని అన్నారు.

## సాగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో పిల్లలను పరామర్శించిన ఐద్వా బృందం



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః** నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వేసిన ఇంజక్షన్లు వికటించి అస్వస్థలకు గురై చికిత్స పొందుతున్న చిన్నారులను ఆదివారం నాడు నల్లగొండ ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వాచిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో చికిత్స పొందుతున్న పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి,మల్లెపల్లి మండల కార్యదర్శి తంగిరాల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జిపై అరకొరగా మట్టి పోసి పనులు ప్రారంభమైనట్లు డ్రామా ఆడారు

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఫైర్




**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నోముల భగత్ ఆదివారం రోజున ఉదయం 8 గంటల 30 నిమిషాలకు గుర్రంపోడ్ మండలంలోని జూనూతుల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కంచర్ల ఇంద్రా రెడ్డి ని, మండల కేంద్రానికి చెందిన సయ్యద్ బాబాను పరామర్శించారు. అనంతరం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, స్థానిక కాంగ్రెస్ నాయకులపై, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.తాను ఆదివారం గుర్రంపోడు మండలంలోని ఆములూరు గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి పనులను పర్యటించి ప్రారంభిస్తానని ముందుగానే పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలియజేశానని నోముల భగత్ తెలిపారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం అర్ధరాత్రికి అర్ధరాత్రి హడావుడిగా బ్రిడ్జిపై అరకొరగా మట్టి పోసి పనులు ప్రారంభమైనట్లు డ్రామా ఆడారని ఆరోపించారు.మేం ప్రారంభిద్దామనుకున్న పనులను రాత్రికే మీరు మట్టి పోయాల్సిన అవసరం ఏముంది? మీరు నిజంగానే పనులు చేయాలనకుంటే, మండలంలో ఇంకా చాలా పెండింగ్‌లో ఉన్న పనులు ఉన్నాయి, వాటిని పూర్తి చేయండి," అని భగత్ సవాలు విసిరారు. కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన, గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు సిగ్గు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఇది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని విమర్శించారు.నియోజకవర్గంలోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జరిగిన సంచలన ఘటనపై కూడా నోముల భగత్ స్పందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుమారు 17 మంది చిన్నారులకు ఇంజెక్షన్ వికటించి తీవ్ర అస్వస్థతకు గురైన విషయాన్ని ప్రస్తావించారు.

"హాస్పిటల్లో చిన్న పిల్లల పరిస్థితి చూస్తే చాలా బాధేస్తోంది. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే (జైవీర్ రెడ్డి) నిద్రపోతున్నారా?" అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఆసుపత్రిలో మందులు, కనీస వైద్య సౌకర్యాలు అరకొరగానే ఉన్నా యని, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన ప్రభుత్వ వైద్య వ్యవస్థ పనితీరుకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు,సర్పంచులు,మండల సీనియర్ నాయకులు, వివిధ హోదాలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు,ఉద్యమకారులు, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో చలికి వణుకుతున్న విద్యార్థులు




**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్ః** రోజురోజుకు పెరుగుతున్న చలికి హాస్టల్లో నివసిస్తున్న విద్యార్థులు వణికిపోతున్నారని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాటాడుతూ విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న సూప్ చూస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్ర రూపం దాల్చడంతో జిల్లా వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో,ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో విద్యార్థినిలు సరైన సొంత భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. విద్యార్థులు నివసించేరూములకు తలుపులు, కిటికీలు లేక అనేకవస్థలు పడుతూ తీవ్రమైన చలికి వనికిపోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రభుత్వంతో చర్చించి ఎస్సీ,ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థులకు దుప్పట్లను, రగ్గులు అదేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.విద్యార్థుల పక్షాన కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విద్యార్థులు జలుబు,దగ్గు,జ్వరం వంటి బాధలతో హాస్పిటల్ పాలవుతున్నారని పేర్కొన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు వేడి నీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నల్లగోండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్,సహాయ కార్యదర్శి కరెం రవి,చేగువేరా,హర్షవర్ధన్,నవీన్, జాన్సన్,నవదీప్ పాల్గొన్నారు.

## అయ్యప్పమాలధారులకు అన్నప్రసాద వితరణ



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:**నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద ఆదివారం నాడు అయ్యప్ప మాలధారులు, అయ్యప్ప భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలోఅయ్యప్ప దేవాలయం చైర్మన్ బెల్లీ వెంకటేశ్వర్లు, ఉడిపి హొటల్ జయరాం,మండలంలోని అయ్యప్ప భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బాతరాజు సాయిలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమిడి ప్రదీప్ గ్రామ కాంగ్రెస్ నాయకుల తో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ. 10వేలు నగదును ఆదివారం అందజేశారు. కార్య క్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య,దేవస్థాన చైర్మన్ కుర్నాల వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు చేవెళ్లి శివకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, ప్రధాన కార్యదర్శి చొప్పరి జనార్ధన్, ఎర్ర విక్రం లింగస్వామి, మధు, సాయి,వెంకటేష్, ఇస్తారి, ఎల్లయ్య, నాగరాజు, జంగయ్య,చరణ్,రాజు, రాములు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన నోముల వెంకటేష్ కుమారుని వివాహం రామన్నపేట మండలం బోగారం సాయి రామ ఫంక్షన్ హాల్ లో జరిగింది వివాహ వేడుకలకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ వివాహ వేడుకల లో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ రమేష్ రాజ్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి మాజీ ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే



**వలిగొండ,, మేజర్ న్యూస్ః**మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి కుమారుని వివాహం చిట్యాల లోని బి.యన్.రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ వివాహ వేడుకలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి నాయకులు బత్తిని లింగయ్య పల్సం సతీష్ కాసుల వెంకన్న పాలకుర్ల వెంకటేశం బాతరాజు బాల నరసింహ చిలుగురి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# బిల్డింగ్ డిజైనింగ్ , ల్యాండ్ సర్వే కార్యాలయం ప్రారంభం



**మునుగోడు,మేజర్ న్యూస్:**మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జాల వెంకన్న తనయులు జాల శ్రీకాంత్ మరియు జాల మణిలు మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్డులో నూతనంగా స్థాపించిన శ్రీ వెంకటేశ్వర అసోసియేషన్స్ బిల్డింగ్ డిజైనింగ్ ,ల్యాండ్ సర్వే కార్యాల యాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూల బొకే, అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మునుగోడు పట్టణ అభివృద్ధి వేగంగా జరుగుతున్న నేపథ్యంలో బిల్డింగ్ డిజైనింగ్, ల్యాండ్ సర్వే వంటి సేవలకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. యువత ఇలాంటి రంగాల్లో ముందుకు రావడం హర్షణీయమన్నారు.అనంతరం ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించి,శుభాకాంక్షలు తెలిపి నూతన కార్యాలయం ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, సర్పంచుల ఫోరం తాజ్ మాజీ అధ్యక్షుడు మిరియాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మండల నాయకులు తాటికొండ సైదులు, జాజుల సత్యనారాయణ, పొలగోని ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాద వితరణ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** కార్తీక మాసంలో అయ్యాప్ప మాలధారణ చేస్తుంటారని,అయ్యాప్ప స్వామికినియమ నిష్ఠలతో పూజలు చేస్తారు.మాల వేసుకున్న భక్తుల ఆహార అవసరాలను తీర్చాటన్ని చాలామంది అదృష్టంగా భావిస్తుంటారని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి అన్నప్రసాద నైవేద్యం సమర్పించారు.అయ్యప్ప దీక్షపరులకు దేవాలయ కమిటీ దాతల సహకారంతో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పుర మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, చింతల సాయిలు,రమేష్,అంజయ్య, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంకి భూమి పూజ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**మండల పరిధి ఎల్లంబావి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్నా శ్రీ సీతారామఆంజనేయ స్వామి దేవాలయంకి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్,నర్సింహో, మొగుదాల రమేష్,రాచకొండ భార్గవ్, మాచర్ల సంతోష్, షరీఫ్, బాలకృష్ణ,దేవాలయ అధ్యక్షుడు పన్నాల ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, మాజీ ఎంపిటిసి కంది భూపాల్ రెడ్డి, కంది రవికాంత్ రెడ్డి, గంజి కృష్ణ, వనం రాఘవేందర్, పాలది బిక్షపతి పాల్గొన్నారు.

## సహకారదాతను సన్మానించిన దేవాలయకమిటీ



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**మండలంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యాప్ప స్వాములు, భక్త సౌకర్యం కోసం పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్ తమ సొంత నిధులు వెచ్చించి బోరుబావిని, దేవాలయ పై కప్పుకు సహకారం అందించిన సందర్భంగా ఆదివారం దేవాలయ కమిటీ సభ్యులచే ఆయనకు సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు నాగిల్ల రామచంద్రం, ఉపాధ్యక్షుడు చింతల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి ఎలుకరాజు నాగరాజు, ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్, తూర్పునూరి నరసింహ గౌడ్, గట్టు పవన్, శ్రీశైలం, మహేష్ గౌడ్, గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం, అన్నమోని గోవిందా రాజు, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక విలేకరులకు నెల నెల గౌరవ వేతనం ఇవ్వాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**ప్రభుత్వం పత్రిక విలేకరులకు నెల నెల గౌరవ వేతనంఇవ్వాలని నేరేడుచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుకొమ్మురామకృష్ణగౌడ్ అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగామాట్లాడుతూపత్రికా విలేకరులు దశాబ్దాలుగా పనిచేస్తున్న జీతం లేని సమయం మంటూ లేని సేవ చేస్తూ నిత్యం ప్రజా సేవలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి ప్రభుత్వ పథకాలు సేవలను ప్రజలకు అందిస్తూ వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు వారి జీవన భృతికి నెల నెల గౌరవ వేతనంగా విలేకరులకు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అను నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా ఉంటున్న విలేకరులను గుర్తించి బీహార్ రాష్ట్రం లో మాదిరిగా విలేకరులకు నెలకు రూ.16000 గౌరవ వేతవిస్తున్నం దున మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విలేకరులందరికీ గౌరవ వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.

## రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలి




**రామన్నపేట, మేజర్ న్యూస్ః**వ్యవసాయ అధికారులు నారుమడి నిర్వహణపై ఎరువులు, పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించి దిగుబడి పెంచేందుకు కృషి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, రబీ సీజన్ ప్రారంభం కావడంతో ఇప్పటికే రైతులు నార్లు పోస్తూ కేవలం ఎరువుల దుకాణదారులు ఇచ్చిన విత్తనాలను మాత్రమే వేస్తూ పంట అనంతరం దిగుబడి రాక పెట్టుబడి పెట్టి అప్పులపాలవుతున్నారని, మండల వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి ఎలాంటి విత్తనాలు వాడాలో ఏ సమయంలో ఎలాంటి ఎరువులు పురుగు మందులు వాడాలో గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు పెట్టి నాణ్యమైన విత్తనాలను సూచించాలని, అలా చేయకపోవడంతో ప్రస్తుతం మార్కెట్లో నడుస్తున్న అనేక రకాల ధ్రువీకరణ లేని కంపెనీలు విత్తనాలను అందిస్తూ వాటి మార్కెటింగ్ కోసం డీలర్లు రైతులకు అంటగట్టడం వల్ల నాణ్యమైన పంట రాక దిగుబడి తగ్గుతుందని వాపోయారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు అవగాహన సదస్సులు నిర్వహించి చలి తీవ్రతను తట్టుకొని నారుమడి ఎలా నిర్వహించాలో, నాణ్యమైన విత్తనాలు ఏ కంపెనీవి వాడాలో సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం నాయకులు కందుల హనుమతు, కల్లూరి నగేష్, అంబటి సురేందర్ రెడ్డి, పాశం రాంరెడ్డి, ఎండీ రషీద్, బొల్ల వెంకన్న, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**హాలియామేజర్ న్యూస్ః** తుమ్మడం, సహస్ర ఫంక్షన్ హాల్లో అనుముల మండలం, ఇబ్రహీంపేట గ్రామం.. యల్లావుల లింగయ్య యాదవ్ కుమారుడు జగదీశ్ యాదవ్ - స్వప్న వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్,జిల్లా సీనియర్ నాయకులు యడవెల్లి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కురాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, మాజీ కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, యల్లావుల లింగయ్య, మర్రి మధు, నందు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం శ్రీనివాస్ రెడ్డి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కెట్ పల్లి పట్టణనికి చెందిన దాసరి వీరమళ్ళు యాదవ్ కలమ్మ కుమారుడు తమ్ముడు శివరామకృష్ణ యాదవ్ -శ్వేత వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన తాజా మాజీ ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాలా రాంరెడ్డి , నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కె సమద్,అయితరాజు వెంకన్న , తిరుగుడు మహాలింగంగ%శీ%, నడింపల్లి లింగయ్య గారులి పాల్గొన్నారు.

# హలో కామ్రేడ్.. చలో ఖమ్మం..

**వలిగొండ మేజర్ న్యూస్:**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ఎల్లంకి మహేష్ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్యానాల దామోదర్ రెడ్డి పాల్గోని ప్రసంగించారు భారత్ గడ్డ పై సిపిఐ భారత్ కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సర ములు నిండి నూట ఒక్కటివ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నడిబొడ్డున జరుగు శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు మన పార్టీ సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ న అభర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని గర్జించి బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కోసం రాజీలేని పోరాటాలు జరిపింది ,ఆనాడు నిషేధం విధించింది కాన్పూర్ విరోట్ పెషధర్ కేసులు పెట్టి నాయకులను జైళ్ళులలో నిర్బంధించారు, అయినప్పటికీ అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను నిర్మించి దేశ విముక్తి కొరకు పోరాటం చేసింది తదనంతరము భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి, నిజాంను గద్దె దించటానికి జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4500మంది అమరులైన అదరక బెదరక పోరాటం చేసి నిజం నవాబును ప్రారదోలి 10 లక్షల భూమిని పంచి, 3000 గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది గరీబ్ హటావో అని చెప్పి బ్యాంకులను చేసిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐది, ఈనెల 21న నల్గొండకు వచ్చి బస్సు




జాతరను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి సహాయ కార్యదర్శి ఎలంక మహేష్ సిపిఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య పోలేపాక యాదయ్య వలిగొండ పట్టణ కార్యదర్శి సలిబద్రి రవీందర్ బాలగోని సత్యనారాయణ నరిగే యాదయ్య కట్ల యాదగిరి బోడిగే సుదర్శన్ సుద్దాల సాయికుమార్ మేడి దేవేందర్ మారోజు నరసింహ చారి కోయగూరి రాములయ్య సలిగంజి కృష్ణ కుమార్ పోషణ పోయిన బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటే బిక్షపతి ముదుగుల ఉపేందర్ మోటే నరసింహ వడ్డెరి రాజు కాంగ్రెస్ పార్టీకి రాజనామా చేసి ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మాజీ సింగల్ వెండో చైర్మన్ లు ఎడ్ల సత్తిరెడ్డి బాల్గురి మధుసూదన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి మండల నాయకులు జక్కా రాఘవేందర్ రెడ్డి ర్యాకల శ్రీనివాస్ సింగిరెడ్డి నర్సిరెడ్డి సుబ్బురి రమేష్ బుచ్చాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు అలివేలు కిష్టయ్య గౌడ్ కుమారుడు పబ్బు జయచందర్ మానస వివాహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి శ్రీమత్స్యగిరి గుట్ట లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అమలు చేయాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:**ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని చిట్యాల మండలంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం స్థానిక మున్సిపాలిటీ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ సమాజంలో 11 శాతం ఉన్నటువంటి సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వాలు వీరికి పెన్షన్తో పాటు వారి యొక్క ఇబ్బందులను వారి యొక్క అవసరాలు గుర్తిస్తూ తిరిగి ఎంతో ప్రాముఖ్యత నివాసం ఉందని వీరి కోసం తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం 2007 ని సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ యొక్క చట్టం ద్వారా ప్రజలు చైతన్యవంతమై తల్లిదండ్రుల యొక్క బాధ్యత వారి పిల్లలదేనని వారి పట్ల ప్రేమ అనురాగంతో మెలిగినప్పుడు సమాజంలో వీరి పట్ల సానుభూతితో మెలగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘ నాయకులు పామనగుండ్ల హత్యలు ముత్తిలింగం జిల్లా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామ పాఠశాలలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిర%శీ% నిర్వహించడం జరిగింది.ఈ శిబిరానికి గ్రామంలో 110 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించిగా, 35 మందికి తెల్ల పువ్వు ఉన్నట్లు గుర్తించాగా, వెంటనే 15 మందికి బస్సులోసూర్యాపేట ఆసుపత్రికి కంటి ఆపరేషన్ చికిత్స కోసం పంపించినట్లు వైద్యులు తెలిపారు. 75 మందికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించి వారికి కంటి అద్దాలు, హై డ్రాపు వాడలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఆర్గనైజర్ బానాల వీరేంద్ర చారి, తురక భీష్మ ప్రీతు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి సంతోష్, కార్యదర్శి పులుసు వెంకన్న, కోశాధికారి గుండా గాని రాము, లయన్స్ క్లబ్ సభ్యులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కేతిరెడ్డి లత రెడ్డి, కేతిరెడ్డి పద్మారెడ్డి, గుమ్మడ వెల్లి సోమయ్య, తాళ్లపల్లి యాదగిరి, వేణు, పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి)

పసుల అశోక్ యాదవ్,తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,తౌణుకునూరి సైదులు గౌడ్, బొడ్డుపల్లి అంజయ్య,ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్,చంద్రారెడ్డి,కాటేపల్లి దేవకుమార్,బాణాల సుదర్శన్ రెడ్డి,నకిరేకంటి వెంకన్న,అంబేద్కర్,సూరయ్య, కొరివి గంగయ్య,నెల్లుట్ల మహేష్, సురేందర్,సాబాధి వాసు,వెంకట్ రెడ్డి,మోహన్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ

**మేజర్ న్యూస్, గుండాలః**



మండల కేంద్రంలో స్థానిక పోలీస్ శాఖ జిల్లా అధికారులు ఆదేశానుసారము గుండాల ఎస్ఐ తేజం రెడ్డి తన సిబ్బందితో వాహనాలు త నీ కి నిర్వహించారు వాహనదారులు రవాణా శాఖ రూల్స్ పాటించి సీటు బెల్టు హెల్మెట్ పెట్టుకొని వాహ నాలు నడపాలని మైనర్లకు వాహనాలు వచ్చినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది వాహనం నడిపిన వాహనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు రవాణా శాఖ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధన పాటించాలన్నారు, ఎల్లారెడ్డి హెడ్ కానిస్టేబుల్ నరేష్ సైదులు యాదగిరి ఉన్నారు.

## నేడు కోదాడ నియోజకవర్గంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన



**కోదాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ఉత్తంరెడ్డితో కలిసి కోదాడ మునగాల నడిగూడెం అనంతగిరి కోదాడ చిలు కూరు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించనున్నట్లు కలెక్టర్ కార్యాలయం నుండి ఆదివారం ప్రకటన వెలిబుచ్చారు. ముందుగా మునగాలమండలం నుండి పర్యటన ప్రారంభమై చిలుకూరు మండలం తో ముగుస్తుందని తెలిపారు. ఆయా మండలాల్లోని పలు గ్రామాలలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ,సమీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

## హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన దీక్షిత



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని జి ఎడవెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని పర్సనబోయిన దీక్షిత జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండ్ వాల్ కు ఎంపికయ్యారు. కర్ణాటకరాష్ట్రంలో ఈనెల 25నుంచి 29 వరకు జరిగే జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో ఆమె పాల్గొన్నట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు దొడ్డి విజయలక్ష్మి తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ నారాయణ కవిత, సిఆర్పి తీరం దాస్ సంతోష్ కుమార్ దీక్షిత ఎంపిక కావడం పట్ల అభినందించారు.

# ఘనంగా కార్తీక వనభోజనాలు



**కోదాడ,మేజర్ న్యూస్:**కార్తీక మాసం చివరి ఆదివారం కావటంతో కోదాడ పట్టణంలో పలు కుల సంఘాల ఆధ్వర్యంలో కార్తీక మన భోజనాల మహోత్సవాలను నిర్వహించారు.కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గం కాకతీయ కమసంక్షేమ సంఘం నాయకులు ఎర్నేని బాబు కుసుమ దంపతుల కుసుమ దంపతులఆధ్వర్యంలో ఆదివారం ఆయన తోటలో వన భోజన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ రావు, ఆంధ్ర రాష్ట్రం మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం నాయకులు తొండపు జనార్దన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసమాజ చైతన్యానికికమ్మ కులస్తులు బాసటగా నిలవాలని సూచించారు. కమ్మ కులస్తులు అన్ని రంగాల్లో రాణించి కమ్మ కులానికి వన్నె తేవాలన్నారు. అనాదిగా కమ్మ కులస్తులు సమాజంలో మార్గదర్శకంగా గౌరవ సూచకంగా వ్యవహరిస్తున్నారని అదే స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కూడా పాటించాలన్నారు. కోదాడ ప్రాంతా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సామాజిక వర్గంలో ఉన్న నిరుపేదలకు విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా తొలుత గోపూజ, ఉసిరి చెట్టుకు పూజలు, శివలింగానికి పాలాభిషేకాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ప్రతినిధులు మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండు రంగారావు, డాక్టర్ సుబ్బారావు ,డాక్టర్ రామారావు , డి.ఎస్.పి కృష్ణ ప్రసాద్, ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు సతీష్, చుండూరు వెంకటేశ్వర రావు, మందలపు శేషు, నలజాల శ్రీనివాసరావు, ముత్తవరపు రామారావు, దండా వీరభద్రం, సాదినేని అప్పారావు, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, పోటు కోటేశ్వరరావు, చిట్టి బాబు, సామినేని శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఉప్పుగండ్ల శ్రీనివాస్, ముత్తవరపు హరిబాబు, పొందూరి రమేష్, కొడాలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ను కార్తీక వనభోజన మహోత్సవము మామిడి తోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్లయ్య యాదవ్ పాల్గొని కార్తీక వనభోజనాలు ఐక్యత ను పెంపొందిస్తాయన్నారు. పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో సమస్యలు పరిష్కరించాలి



**కోదాడ,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యారంగాన్ని పటిష్టం చేయకుండా విద్యార్థుల పట్ల వ్యతిరేకత భావంతో విద్యా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ నాయకులు రాయపూడి చిన్ని, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామ నరసయ్య లు అన్నారు. లు అన్నారుఆదివారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన పిడిఎస్ యు కోదాడ డివిజన్ 23వ మహాసభ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి, జంపాల, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్ లాంటి ఎందరో అమరవీరులు అందించిన స్ఫూర్తితో గత 50సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థిసంఘం పిడిఎస్యుఅని కొనియాడారు. ప్రభుత్వం ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చేముందు విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యా కాషాయకరణ పెంచి పోషిస్తూ విద్యార్థుల మెదళ్లను మతోన్మాదం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ మహాసభలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఉపాధ్యక్షులు భరత్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పులి రాఖి, ఉమేష్, సాయి, గణేష్, విష్ణు, వీరబాబు, సిద్ధార్థ, సాయి చరణ్, శ్రీమంత్, మణి పాల్గొన్నారు.

# చేపలపెంపకంతో మత్స్యకారులకు లబ్ధి:ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:**మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు రాష్ట్రం ప్రభుత్వం చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకం చేపడుతోందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం పురపాలక పరిధిలోని లక్కారంలో మత్స్యశాఖ పంపిణీ చేసిన 90 వేల చేప పిల్లలను ఆయన చేతులమీదుగా పెద్ద చెరువులో విడిచిపెట్టారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. గంగపుత్రులు, ముదిరాజులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మత్స్యకారుల కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్, జిల్లా మత్స్యకార సంఘ చైర్మన్ పాశం సంజయ్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మోగుదాల రమేష్ గౌడ్,పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహా, గౌడ్ బోయ దేవేందర్, మాజీ వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, బాలా మంచు రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్,బత్తుల విప్లవ కుమార్, తిరుపతి రవీందర్, హన్నుబాయి, పాశం శ్రీను, రావుల స్వామి, అర్ధ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:**బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి డిమాండ్ చేశారు ఆదివారం రన్ ఫర్ సోషల్‌జస్టిస్ మార్నింగ్ వాకర్స్ తో వలిగొండ బస్టాండ్ నుండి హైస్కూల్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి రాజ్యాంగాన్ని సవరిం చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు 42 శాతం రిజర్వేషన్లు బీసీల హక్కు అని రిజర్వేషన్లు సాధించుకునే వరకు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాలని యాదగిరి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నారాచర్ల రమేష్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పబ్బు సురేందర్ కాసుల వెంకటేశం పబ్బు వెంకటరమణ బత్తిని బిక్షపతి శివ మారగోని బాలయ్య కామెడీ కృష్ణ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ



**కనగల్ మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ కొనసాగింది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు, పూలు పండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పులనడుమ ఆలయ ప్రదక్షిణలుచేసి అమ్మవారికి బోనమును ఇష్టమైన నైవేద్యం గా సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ అమ్మవారికి ముడుపులుకట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలాఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శబరి నగర్ లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంను లిఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ అత్యంత వైభవం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త దేవతా ప్రార్థన, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అష్టోత్తర శతనామావళి,దూపము, నైవేద్యము, కర్పూరహారతి, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శ్రీ అయ్యప్ప స్వామి అధాంగ పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, దీపము, నైవేద్యము, హారతి, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోష, అయ్యప్ప స్వామికి 18రకాలకలశాలతో అభిషేకము, 18రకాల పాలు, పెరుగు, నెయ్యితో అభిషేకాలు చేశారు.అనంతరం పుష్పాభిషేకం,స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించి పడిపూజను నిర్వహించి ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి మార్కెట్ చైర్మన్ వేనారెడ్డిలు పడిని వెలిగించారు. అన ల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీని వాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బైరు శైలేందేర్ గౌడ్, కుంభం రాజేందర్, డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి పాల్గొన్నారు.

## నీటి సమస్యకు పరిష్కరించిన ఎన్ఆర్ఐ



చింతలపాలెం మేజర్ న్యూస్:-చింతలపాలెం మండలంలోని చింత్రియాల పునరావాస గ్రామం ఎస్సీ కాలనీలో నెలకొన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. సుమారు 50 కుటుంబాలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించిన మఠంపల్లి గ్రామానికి చెందిన హాఫిజ్ షేక్ అల్లభక్షు, దారుల్ హిదయ ఫౌండేషన్ ద్వారా అమెరికా చికాగోలో నివసిస్తున్నఎన్ఆర్ఐ మహ్మద్ అబ్దుల్ మాజీద్ కుటుంబానికి వివరించారు.విషయం తెలిసిన వెంటనే మాజీద్ కుటుంబ సభ్యులు బసీమా ఖాతున్ మాజీద్, డాక్టర్ సుబిఆ మాజీద్, డాక్టర్ సమీఆ మాజీద్, సుహ మాజీద్‌లు స్పందించి ఫౌండేషన్ సహకారంతో బోరు త్రవ్వించి, నీటి కొరత లేకుండా ఓవర్‌హెడ్ ట్యాంకును ఏర్పాటు చేయించారు. విద్యుత్ సమస్యలు ఉండే ప్రాంతంగా గుర్తించబడినప్పటికీ, ప్రజలకు నిరంతర నీటి సమకూర్పు కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.ఆదివారం బోరు, ట్యాంకు ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి స్పందించిన మహ్మద్ అబ్దుల్ మాజీద్ కుటుంబానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఉంగరాల సైదా, సలోమాన్, రాకేష్, సత్యం, కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు నిధులు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి ఇవ్వొద్దు

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ భవన ,ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లిస్తున్న తీరును, కార్మికులకు ఉపయోగం లేని హెల్త్ టెస్టుల పేరుతో బోర్డు నిధులను కాజేయడాన్ని ఖండిస్తూ, నవంబర్ 28న సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, అలాగే డిసెంబర్ 5న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాలను జయప్రదం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు నిచ్చింది. ఆదివారం హుజూర్నగర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్, ఏఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్, ఐఎఫ్టియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామల్ల శ్రీను మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను సిఎస్‌సి హెల్త్ టెస్టుల పేరిట 500 కోట్ల రూపాయలు, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు 346 కోట్లు మళ్లించడాన్ని తీవ్రంగా ఖండించారు. వెల్ఫేర్ బోర్డు నిధులు నేరుగా కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలను జయప్రదంకు



నియోజకవర్గ స్థాయి బైకు ర్యాలీ నవంబర్ 19న పట్టణంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారుఈ సమావేశంలో సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు రాష్ట్ర జిల్లా మండల నాయకులైన ములకలపల్లి పద్మ లకవత్ బాలాజీ నాయక్ నరసింహారావు జక్కి సురేష్ ధనావత్ నెహ్రూ జంజనం కోటేశ్వరరావు బానోతు పార్వతి షేక్ ముస్తఫా నకిరేకంటి అంజయ్య నందిపాటి సైదులు ఉపతల రామకృష్ణ నాగుల్ గండు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావాలి



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువన గిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం డైరెక్టర్ బండి రాజు గౌడ్ ఒక ప్రకటన లో మాటాడుతూ జిల్లాలో గీత కార్మికుల పరిస్థితి రోజు రోజుకు దిగజారుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వృత్తి నిర్వహణలో గాయపడిన గీత కార్మికులకు,ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా సహాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి గీత కార్మికుడు అత్యంత ప్రమాదకరమైన పనులు చేస్తున్నప్పటికీ,సరైన భద్రతా పరికరాలు లేకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆయనపేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కార్మికునికి సేఫ్టీ మోకులు, అలాగే రోజువారి పనులు సులభతరం చేయడానికి టి.వి.ఎస్ వాహనాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గీత వృత్తి అభివృద్ధి,కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి,వారికి సామాజిక భద్రత, ఆర్థిక సహాయం,శిక్షణా అవకాశాలు కల్పించాలని రాజు గౌడ్ స్పష్టం చేశారు.

## బుద్ధవనం సందర్శించిన అంబేద్కర్ మనవడు



**నాగార్జునసాగర్,మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆదివారము నాడు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు,డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మనుమడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా లోని నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం గెస్ట్ హౌస్ లో బస చేశారు. సాగర్ సందర్శనలో భాగంగా బుద్ధవనం లో బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి వందనం ఘటించిన అనంతరం బుద్ధ వనములోని బుద్ధ చరితవనం, జాతకవనం, స్థూప వనం, ధ్యానవనం, మహాస్థూపాలను సందర్శించారు. బుద్ధ వనంలోని సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలిపే లఘుచిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ విగ్రహం వద్ద బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ వనం కండువాళ్ళతో సన్మానం చేసి మెమెంటోలు, బ్రోచర్లను బహూకరించారు. బుద్ధవనం లోని శిల్పాల శైలిని, బుద్ధవనం విశేషాలను వారికి వారు వివరించారు. ఈ సందర్భంగా భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో బుద్ధవనాన్ని మహా అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. బుద్ధవనం బౌద్ధ భిక్షువులకు, బౌద్ధ అభిమానులకు ఎంతో పవిత్రమైన ప్రదేశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుద్ధ వనాన్ని పూర్తిస్థాయిలో మరింతగా వేగంగా అభివృద్ధి చేయాలని కోరారు. వీరితోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు దేవి ప్రసాద్, కెప్టెన్ ప్రవీణ్ నికాడే, మేజర్ చంద్రకాంత్, లక్ష్మయ్య, సమతా ప్రసాద్ తదితరులు వీరి వెంట ఉన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



**నూతనకల్,మేజర్ న్యూస్:** ఐకెపి,పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. అదివారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని ఎలాంటి తరుగులు లేకుండా కొనుగోలు చేసి రైతుల ధాన్యానికి బిల్లులు, బోనస్ ను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటికాడికి వచ్చిన సమయంలో తుపాన్ తో రైతులు చాలా నష్టపోయారని అన్నారు.తుఫాన్ తో నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.నష్టపోయిన రైతులకు నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,మండల కమిటి సభ్యులు తొట్ల లింగయ్య,బొజ్జ శ్రీను, బత్తుల జనార్దన్,కూసు సైదులు, గాజులు జానయ్య,సామ సురేందర్ రెడ్డి,అనంతుల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభకు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రం లో ఎస్కే షరీఫ్ అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాట చేసే పార్టీ అని అన్నారు. ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బుడిగె సైదులు, మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు గుండాల సత్తయ్య దేశవోని బాలరాజు కడగంచి రామలింగయ్య,బాల్ రెడ్డి బొలుగూరి లింగయ్య, దేవేందర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు



**గరిడేపల్లి మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు లింగయ్య మృతి పార్టీ కి తీరని లోటని సిపిఎం పార్టీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు పల్ల వెంకట్ రెడ్డి, ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్ అన్నారు ఆదివారం మండల పరిధిలో ని కాల్వపల్లి గ్రామంలో లింగయ్య అనారోగ్యం తో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లడుతూ లింగయ్య నిరుపేద కుటుంబం లో పుట్టి పేదల పక్షాన ఉండి పోరాటాలు రైతుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేశాడని అన్నారు గ్రామ కార్యదర్శి గా మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గ పార్టీ లో కీలక పాత్ర పోషించడని కొని ఆడారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు ఎర్రజెండామాటున ఉంటూ పేద బడుగు బలహీన వర్గాల సమస్య ల పరిష్కారం చేశావడని ఎర్ర జెండా ద్వారానే సమ సమాజం ఏర్పడుతుంది అని అన్నాడు. లింగయ్య కుటుంబానికి సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మండల కమిటీ సభ్యులు దోసపాటి సుధాకర్ తుమ్మల సైదయ్య రాయిరాల శ్రీనివాస్ గుడి లక్ష్మయ్య గూడెం మట్టయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రిగూడ మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య కుమారుడి వివాహం మండల కేంద్రంలో విజయ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. భారతి గార్డెన్‌లో జరిగిన నాంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కామిశెట్టి వెంకటేష్ వివాహానికి ఎమ్మెల్యే హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేన్నమనేని రవీందర్ రావు, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, శివన్నగూడ నీలకంఠ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కంచుకట్ల సుభాష్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, అజిలాపురం మాజీ తాజా సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్య, మేతరి యాదయ్య, నాయకులు రామిడి వెంకట్ రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, ఈదరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు శేఖర్, పగడాల లింగయ్య, టిఆర్ఎస్ యూత్ నాయకులు వనమాల మహేష్, ఊరిపక్క మహేందర్, గ్యార వెంకటేష్, ఎడ్ల ముత్తయ్య, మారయ్య ,ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన వంగూరి నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆదివారము నగేష్ కుటుంబానికి తనతోపాటు పోచంపల్లిలోని జిల్లా పరిషత్ 2004-2005 హైస్కూల్లో పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు రూ. 50,000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో కొంగరి కిషోర్, నల్లగంటి ప్రకాష్, గుండ్ల మహేష్, బూడిద హరిక్రాంత్, బొంగు కిరణ్, కందుకూరి కిషన్, వంగూరి రమేష్, వరికుప్పల బాలకృష్ణ,పాండాలా మల్లేష్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

## జిల్లా కేంద్రంలో బీసీల న్యాయ సాధన దీక్ష



**నల్గొండ, మేజర్ న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, బీసీ జాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు, నల్లగొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఆదివారం ఎన్జీ కాలేజీ ప్రాంతంలో న్యాయ సాధన దీక్ష చేపట్టారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, దీక్షలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. 243 బి 6 ఆర్టికల్ ప్రకారం ఇవ్వడానికి స్వయం ప్రతిపత్తి కల్పించిందని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్నిదని అన్నారు. ఇప్పటికైనా 42% రిజర్వేషన్ను చట్టం చేస్తూ ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు . విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే పార్లమెంట్లో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి నట్లయితే చట్టబద్రత ఉంటుందని దాని బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అన్నారు. 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని ఈ న్యాయ సాధన దీక్షలో వారు డిమాండ్ చేశారు. దీక్ష కార్యక్రమంలో గుండు వెంకటేశ్వర్లు, కూరెళ్ళ విజయ్ కుమార్, బక్కతట్ల వెంకన్న యాదవ్, జేరిపోతుల రమేష్ గౌడ్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, అఖిలభారత యాదవ సంఘం జిల్లా కార్యదర్శి సుంకరబోయిన శివకుమార్ యాదవ్, విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు, బీసీ సంఘం జిల్లా నాయకులు బీసీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మునుగోడులో రన్ ఫర్ సోషల్ జస్టిస్



**మునుగోడు,మేజర్ న్యూస్:** బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాలలో చట్టబద్ధత కల్పించాలని బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఆదివారం ఉదయం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం నుండి చౌటుప్పల్ రోడ్డు హైస్కూల్ వరకు, నల్లగొండ రోడ్డు మార్కెట్ యాడ్ వరకు, బీసీ నాయకులు రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% చట్టబద్ధ హక్కులు సాధించే వరకు బీసీల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్, మునుగోడు మండల అధ్యక్షులు గుంటోజు వెంకటాచారి,బీసీ సంక్షేమ సంఘం యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ,సిపిఐ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాసం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి, యాదవ్ మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరేళ్ల సైదులు, పర్వతం గోవర్ధన్, దొరమామిడి యాదప్ప, నవీన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**చివ్వేంల, మేజర్ న్యూస్:** గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగి ఆదివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ లో గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మత్తు బారిన బడి జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నా యువతకు ప్రజలకు రైతు లకు హమాలీలకు సందేశాలతో అవగాహన కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కోసం తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు సంతలో రద్దీగా ఉన్న ప్రాంతాలలో సెలవురోజులలో ఖాళీ సమయంలో మత్తు పదార్థాలు మాదకద్రవ్యా లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జనచైతన్యం చేస్తూ యువతకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ధూమపానం మద్యపానం ఆరోగ్యానికి హానికరం నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ మైకు పట్టుకుని ఫ్లెక్సీతో విచిత్ర వేషధారణతో కరపత్రాలు పంచుతూ ఐకెపి సెంటర్ మొత్తం కలియ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.

## ప్రభుత్వం పత్రికా విలేకరులకు గౌరవ వేతనం ఇవ్వాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాట్లాడుతూ పత్రికా విలేకరులు దశాబ్దాలుగా పనిచేస్తున్న జీతం లేని సమయం మంటూ లేని సేవ చేస్తూ నిత్యం ప్రజా సేవలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి . ప్రభుత్వ పథకాలు సేవలను ప్రజలకు అందిస్తూ వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు వారి జీవన భృతికి నెల నెల గౌర వ వేతనంగా విలేకరులకు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న విలేకరులను గుర్తించి బీహార్ రాష్ట్రం లో విలేకరులకు నెలకు 16000 గౌరవ వేతవిస్తున్నందున మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విలేకరులందరికీ గౌరవ వేతనం ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు పాల్గొన్నారు.

## విలేకరులకు నెల నెల గౌరవ వేతనం ఇవ్వాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పత్రికా విలేకరులు దశాబ్దాలుగా పనిచేస్తున్న జీతం లేని సమయం మంటూ లేని సేవ చేస్తూ నిత్యం ప్రజా సేవలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి . ప్రభుత్వ పథకాలు సేవలను ప్రజలకు అం దిస్తూ వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు వారి జీవన భృతికి నెల నెల గౌరవ వేతనంగా విలేకరులకు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అనునిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న విలేకరులను గుర్తించి బీహార్ రాష్ట్రం లో విలేకరులకు నెలకు 16000 గౌరవ వేతవిస్తున్నందున మన రాష్ట్ర ప్రభుత్వం కూడా విలేకరులందరికీ గౌరవ వేతనం ఇవ్వాలని కోరుకుంటు న్నాం. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు లు తాటికొండ లక్ష్మణ్. గుంటూరు రాము .కృష్ణారావు గోరంట్ల శ్రీనివాస్, విజయ్, గుడు గుంట్ల బిక్షం, టి లక్ష్మారెడ్డి, ఎం రామ్ రెడ్డి, ఎల్ ఉపేందర్, ఎస్.కె అబ్దుల్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర గొప్పది



**రాజపేట,మేజర్ న్యూస్:** జాతీయ పత్రిక దినోత్స ఎాన్ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆదివారం రాజపేట మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకువారధిగా పని చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకుపత్రికలు, జర్నలిస్టులు కృషి చేస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో పత్రికలు పెట్టుబడిదారీ వర్గాల చేతుల్లో బందీ అయిపోయి పక్షపాత ధోరణి పెరిగిపోయిందన్నారు. పత్రికల యాజమాన్యాల ఒత్తిడిలు,రాజకీయ నాయ కుల బెదిరింపులతో జర్నలిస్టుల జీవితాలు అగమ్య గోచరంగా తయారయ్యా యని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు పోషించిన పాత్ర అమోఘ మైంద న్నారు. జర్నలిస్టులందరికీ స్వేచ్ఛగా పనిచేసే వెసులుబాటును యాజమా న్యాలు కల్పించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలం జర్నలిజంలో పనిచేసిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపా యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పత్రికా రంగాలకు కూడా ప్రభుత్వాలు తగిన సహకారం అందించాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలి స్టుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మేమెంతో మాకంత వాటా దక్కాల్సిందే



**నడిగూడెం మేజర్ న్యూస్ :** ఇటీవల జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందిన ఉత్సాహంతో స్థానిక సంస్థలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తుందని,కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేంత వరకు స్థానిక సంస్థల జోలికి వెళ్లొద్దని బీసీ హక్కుల సాధన సమితి కోదాడ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు మండవ నాగమణి ప్రభుత్వానికివిజ్ఞప్తిచేసారు.ఆదివారం ఆమె నడిగూడెం లో పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాల కాలంలో అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ బీసీలను మోసగిస్తూనే ఉన్నదని మోసపోవడం బీసీలకు పరిపాటిగా మారిందని, రేవంత్ రెడ్డి పై ఎంతో నమ్మకం ఉంచి ఆ ప్రభుత్వాన్ని గద్దె ఎక్కించామని అందుకు అనుకూలంగానే ఆయన 42%స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించి బిల్లు ఆమోదింపజేసే కేంద్రానికి పంపితే,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ బిల్లు అమలు కాకుండా ఆమోదించకుండా మోకాలడ్డుతోందని విమర్శించారు. బీజేపీ పార్టీ బీసీలకు ప్రధాన శత్రువుగా మారిందని,తెలంగాణ ప్రజల చైతన్యం వల్లనే ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్ రాకుండా పోయిందని తెలంగాణ బీసీల చైతన్యానికి నిదర్శనమన్నారు. బీసీలకు 42 శాతం అమలుతోనే ఎన్నికలకు పోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కమలాకర్ మృతి చాలా బాధాకరం



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ మృత దేహానికి జిల్లా ఎస్పీ నరసింహ ప్రభుత్వ హస్పటల్ లో ఆదివారం పూలమాల వేసి నివాళి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ కమలాకర్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరని కమలాకర్ మంచి సర్వీస్ రికార్డు కలిగిన వ్యక్తి, ఒక మంచి పోలీస్ కోల్పోయామని ఆవేద వ్యక్తం చేశారు. కమలాకర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, కమలాకర్ ఆశయాలు, ఆలోచనలు ముందుకు తీసుకెళ్తామన్నారు. పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజల రక్షణ,సమాజ రక్షణలో ప్రాణాలు పణంగా పెట్టీ నిరంతరం పని చేస్తున్నారని తెలిపారు. విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పి వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు నాగేశ్వరరావు, వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ ఉన్నారు.